ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
సూర్యాపేట
5
మంగళవారం 23 జనవరి 2024

హెల్ప్‌లైన్ నంబర్లు
దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980
నల్లగొండ : 18004251442
యాదాద్రి : 1800 425 7106
సూర్యాపేట : 1800 425 1972

చికెన్ ధరలు
గుడ్డు డజన్ ధర: 65

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిలెస్
యాదాద్రి	రూ.109	158	180
సూర్యాపేట	రూ.135	173	200
నల్లగొండ	రూ.119	173	196

ఉష్ణోగ్రత గరిష్ఠం 29.5 । కనిష్ఠం 19.2




మార్మోగిన జై శ్రీరామ్

అయోధ్యలో ఘనంగా బాలరాముడి ప్రాణప్రతిష్ట సందర్భంగా వేడుకలు

అయోధ్యాపురిలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ మహోత్సవాన్ని భక్తులు కనులారా వీక్షించి పులకించారు. జగదభిరాముడి వేడుకలను తిలకించేందుకు జిల్లా వ్యాప్తంగా ఆలయాల్లో ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటుచేశారు. అయోధ్య రామాలయంలో అర్చకులు తెల్లవారుజామునే సంప్రోక్షణతో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ మహోత్సవాన్ని ప్రారంభించగా, జిల్లాలోని ఆలయాలకు అప్పటికే పెద్ద సంఖ్యలో చేరుకున్న భక్తులు వీక్షించి జగదభి రాముడికి జేజేలు పలికారు. రామనామస్మరణతో ఆలయాలన్నీ మార్మోగాయి. భక్తుల భజనలు, కీర్తనలతో అంతటా ఆధ్యాత్మిక సందడి నెలకొంది. ఆలయ నిర్వాహకులు, పలువురు భక్తులు భక్తులకు అన్నదానం చేశారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లో వీధుల్లో ఏర్పాటుచేసిన ఎల్ఈడీ స్క్రీన్ల వద్ద భక్తులు గుమిగూడి అయోధ్యలోని క్రతువులను వీక్షించారు. జై శ్రీరాం నినాదాలతో భక్తులు సందడి చేశారు.

8లో




నేరేడుచర్లలో రామపూజకు పెద్దసంఖ్యలో హాజరైన భక్తులు

సూర్యాపేటలో దీపాలతో జై శ్రీరాం



అయోధ్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠను సూర్యాపేటలో ఎల్ఈడీ స్క్రీన్‌పై చూస్తున్న భక్తులు



చిలుకూరు రామాలయంలో హోమం నిర్వహిస్తున్న భక్తులు



రఘునాథపాలెంలో శోభాయాత్రలో పాల్గొన్న శ్రీరామ భక్తులు



హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న కేటీఆర్

పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే ఎజెండా

- ఫిబ్రవరిలో నియోజకవర్గాల వారీగా బీఆర్ఎస్ సమావేశాలు
- నియోజకవర్గాన్ని ఒక్కరి చేతిలో పెట్టొద్దు
- ఉద్యమకారులను పట్టించుకోలేదు
- నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గస్థాయి సమావేశంలో నేతలు

గత పార్లమెంటు ఎన్నికల సమయంలో ఎమ్మెల్యేలంతా బీఆర్ఎస్ వారే అయినా, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్న రెండు స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. అదే తీరుగా రెండు పార్లమెంటు స్థానాలను గెలుచుకోవాలని బీఆర్ఎస్ యోచిస్తోంది. ఈ మేరకు సోమవారం నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గస్థాయి సమీక్ష సమావేశాన్ని బీఆర్ఎస్ హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించింది.
- (ఆంధ్రజ్యోతి ప్రతినిధి,నల్లగొండ):

నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గస్థాయి సమీక్ష సమావేశంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు మాట్లాడుతూ, ప్రభుత్వాన్ని నడిపేందుకు అధిక సమయం ఇచ్చామని, పార్టీని, క్యాడర్‌ను నిర్లక్ష్యం చేశామని, ఎమ్మెల్యేలపై వ్యతిరేకత ఉన్నా, కేసీఆర్‌కు డోకా లేదన్నారని,రాజుగారి ఇంట్లో పెళ్లికి ఊరంతా పాలు పోశామన్న చందంగా ఫలితాలు వచ్చాయని అభిప్రాయపడ్డారు. అయితే అంతా ఎమ్మెల్యేల చేతుల్లో పెట్టడంతోనే నష్టం జరిగిందని, ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యం ఇచ్చారని, ఇప్పుడు వారే పార్టీ వీరాయించారని, ఉద్యమకారులకు పార్టీలో ఎప్పుడూ మొండిచేయే మిగులుతోందని పలువురు నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.

వచ్చే ఎన్నికలే ఎజెండాగా ముందుకు

గత పార్లమెంటు ఎన్నికల నాటికి ఉమ్మడి జిల్లాలోని 12 అసెంబ్లీ స్థానాలకు తొమ్మిది స్థానాల్లో బీఆర్ఎస్ నేతలే ఎమ్మెల్యేలుగా ఉన్నారు. రాష్ట్రంలో పార్టీ అధికారంలో ఉంది. అయినా నల్లగొండ పార్లమెంటు స్థానంలో కాంగ్రెస్‌కు చెందిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, భువనగిరి పార్లమెంటు స్థానంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి విజయం సాధించారు. ప్రస్తుతం 12అసెంబ్లీ స్థానాల్లో సూర్యాపేట నియోజకవర్గంలో మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి ఒక్కరే బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్నారు. గత పార్లమెంటు ఎన్నికలు, ఫలితాలు, అనుభవాలను దృష్టిలో పెట్టుకొని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో రెండు స్థానాలను బీఆర్ఎస్ అభ్యర్థులే కైవసం చేసుకునేలా ప్రణాళికలు సిద్ధం చేసుకొని, సమన్వయంతో ముందుకు వెళ్లి విజయం సాధించాలని పార్టీ నేతలు కేటీఆర్, హరీష్‌రావు, జగదీష్ రెడ్డి, కడియం శ్రీహరి భరోసా నింపే ప్రయత్నం చేశారు.

సమన్వయలోపమే దెబ్బతీసింది

పార్టీకి, ప్రభుత్వానికి మధ్య సమన్వయం లేకపోవడం వల్లే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సోషల్ మీడియాలో జరిగిన అసత్య ప్రచారాన్ని గట్టిగా తిప్పికొట్టలేకపోయామని, కాంగ్రెస్ అభూతకల్పనలు, అబద్ధాలతో ప్రజలను తప్పుదోవ పట్టించిందన్నారు. తాము మాట్లాడటమే మొదలు పెట్టకముందు కాంగ్రెస్ వాళ్లు ఉలికిపడుతున్నారని, కేసీఆర్ అసెంబ్లీకి వస్తే ఇంకెలా ఉంటుందో ఊహించుకోవాలన్నారు. సమావేశంలో మంత్రి జగదీష్ రెడ్డితోపాటు మాజీ ఎమ్మెల్యేలు భాస్కర్‌రావు, బొల్లం మల్లయ్య యాదవ్, తదితరులు మాట్లాడారు.

నియోజకవర్గ బాధ్యతలు ఒక్కరికే వద్దు

ఎమ్మెల్యేనే సుప్రీం, నియోజకవర్గానికి ఆయనే సీఎం, ఆయనకు తెలియకుండా ఏ పనీ ముందుకెళ్లొద్దంటూ అధిష్ఠానం నిర్ణయించడంతోనే ఈ ఫలితాలు వచ్చాయని సమావేశానికి హాజరైన కొందరు నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా ఆ విధానాన్ని మార్చుకొని నియోజకవర్గం మొత్తం ఒక్కరి చేతిలో పెట్టకుండా సమష్టి నిర్ణయాలకు అవకాశం ఉండేలా చూడాలని అభిప్రాయపడ్డారు. డబ్బున్న వారికే పదవులు, టికెట్ ఇచ్చారని, ఆ బ్యాచ్ అధికారం ఎక్కడ ఉంటే అక్కడ ఉంటుందని, పార్టీ ఓటమిపాలు కాగానే మున్సిపల్ చైర్మన్‌లు, కౌన్సిలర్లు, సర్పంచులు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్‌లో చేరుకున్న ఉదంతాలను వివరించారు. ఉద్యమకారులకు పార్టీలో మొదటి నుంచి అన్యాయం జరుగుతోందని, ఇకనైనా ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.

పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై అసమ్మతి అప్పుడే మొదలైందని, ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో విజయం సాధించేందుకు కార్యాచరణ ప్రారంభించాలని పార్టీ పెద్దలు సూచించారు. ఫిబ్రవరి మొదటి వారంలో నియోజకవర్గాల వారీగా సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. త్వరలోనే మండల, జిల్లా కమిటీలు ఏర్పాటు చేసుకుందామన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకత వ్యక్తమవుతోందని, ఆరు గ్యారెంటీల్లో రెండింటినే ఆచరణలోకి తెచ్చారని, ఎన్నికల వేళ, అధికారంలోకి వచ్చిన తరువాత 200 యూనిట్ల వరకు విద్యుత్ బిల్లులు కట్టాల్సిన పనిలేదని ప్రకటించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నిరుద్యోగ

అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సమావేశాలు

భృతికి సంబంధించి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వంటి నేతలు చేసిన ప్రకటనల వీడియో క్లిప్పింగ్‌లను ఈ సమీక్షా సమావేశంలో ప్రదర్శించారు. వీటిని ప్రచార అస్త్రాలుగా వినియోగించుకోవాలని సూచించారు. నాగార్జునసాగర్ ఆయకట్టుకు కాంగ్రెస్ పాలనలో మొదటిసారి క్రాప్ హాలిడే ప్రకటించే దుస్థితి దాపురించిందని విమర్శించారు. కృష్ణా రివర్ బోర్డుకు ప్రాజెక్టులను అప్పగించి తెలంగాణ జుట్టును కాంగ్రెస్ సర్కారు కేంద్రం చేతిలో పెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీరాంసాగర్ చివరి ఆయకట్టును కాంగ్రెస్ ప్రభుత్వం ఎండబెడుతోందన్నారు. కాంగ్రెస్, బీజేపీ అక్రమ సంబంధం నల్లగొండ మునిసిపాలిటీలో అవిశ్వాసం సందర్భంగా బయటపడిందన్నారు. మైనారిటీలకు ఈ సంబంధం గురించి వివరించాలని అభిప్రాయపడ్డారు.

ప్రణాళికలు సిద్ధం చేయాలి



ప్రణాళిక సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటరావు

సూర్యాపేట(కలెక్టరేట్), జనవరి 22 : జిల్లాలోని పంచాయతీల అభివృద్ధి కోసం ఈ నెల 30వ తేదీలోపు ప్రణాళిక సిద్ధం చేసి, వివరాలను ఈ-గ్రామ స్వరాజ్ పోర్టల్‌లో నమోదు చేయాలని కలెక్టర్ ఎస్ వెంకటరావు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ ప్రియాంకతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో ప్రాథమిక అవసరాలను గుర్తించి, వాటి కల్పనకు ప్రణాళికలను రూపొందించాలన్నారు. గ్రామకార్యదర్శులతో కలిసి ఇంజనీరింగ్, మహిళాభివృద్ధిపై ప్రభుత్వ ఆదేశాల మేరకు 409 అంశాల్లో ప్రణాళికలు రూపొందించాలన్నారు. వివరాలను ఈ-గ్రామ స్వరాజ్ పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రతి పంచాయతీలో గ్రామసభలు నిర్వహించి శిశు, మహిళాభివృద్ధి, ఆరోగ్యం, అంశాలపై పరిశీలించి గ్రామసభలో ప్రజలు వివరించాలని ఆదేశించారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఎస్ వెంకటరావు అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ ప్రియాంకతో కలిసి వెబెక్స్ ద్వారా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమస్యల పరిష్కారం కోసం వచ్చే ప్రజల ననుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. స్థానికంగా అధికారులు సమస్యలను పరిష్కరించకపోవడంతోనే ప్రజలు కలెక్టరేట్‌కు వస్తున్నారని తెలిపారు. ఈ నెల 25న నిర్వహించే ఓటర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. అదేవిధంగా ఈ నెల 26న జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్‌లో గణతంత్ర వేడుకలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. సమావేశంలో డీఆర్‌డీవో సుందరి కిరణ్‌కుమార్, జడ్పీ సీఈవో సురేష్‌కుమార్, డీఎఫ్‌వో సతీష్‌కుమార్, సీపీవో వెంకటేశ్వర్లు, అధికారులు మాధవరెడ్డి, శిరీష, జ్యోతి పద్మ, యాదయ్య, రామారావునాయక్, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ఎఫ్‌టీఎల్‌ని ఆక్రమిస్తే చర్యలు

ఆత్మకూర్(ఎస్), జనవరి 22 : చెరువు ఎఫ్‌టీఎల్(నీటి నిల్వ సామర్థ్య పరిధి)ని ఆక్రమించి తవ్వకాలు, నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటామని డీఈ నగేష్ హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలోని చెరువు పరిధిలో గాతులు తీయించారు. పెద్దచెరువు నుంచి పెద్దగట్టుకు రాయిని తరలిస్తున్నారని స్థానిక రైతులు చేసిన ఫిర్యాదు మేరకు మూడు రోజుల క్రితం విచారణ చేపట్టిన అధికారులు చెరువు శిఖం భూముల నుంచి రోడ్డు వేయడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. చెరువు శిఖంలో నుంచి వేసిన రోడ్డుని తొలగించారు. రోడ్డుకు అడ్డంగా గాతులు తవ్వారు. ఎఫ్‌టీఎల్ పరిధిలోని క్రషర్ యజమాని రోడ్డు వేసుకొని పెద్దగుట్టలో బ్లాస్టింగ్ చేస్తూ చెరువు నుంచి బండరాళ్లను తరలిస్తున్నారని గుర్తించారు. చెరువు శిఖం భూమిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో ఏఈ రామరావు, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.



చెరువు శిఖంలో అధికారులు తవ్వించిన గాతు

పోలీస్ కుటుంబాలకు బాసటగా భద్రత పథకం



పోలీస్ హెడ్‌కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు చెక్ అందజేస్తున్న ఎస్పీ రాహుల్ హెగ్డే

సూర్యాపేటక్రైం, జనవరి 22 : పోలీస్ సిబ్బంది కుటుంబాలకు బాసటగా పోలీస్ భద్రత పథకం నిలిచిందని ఎస్పీ రాహుల్‌హెగ్డే బీకే అన్నారు. సూర్యాపేట రూరల్ పోలీస్‌స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ వెంకటయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, భద్రతా పథకం కింద మంజూరైన చెక్కును సోమవారం ఆయన కుటుంబ సభ్యులకు ఎస్పీ తన కార్యాలయంలో అందజేశారు. పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ పనిచేస్తుందన్నారు. ప్రమాదవశాత్తు సిబ్బంది మృతి చెందితే భద్రత, చేయూత, గ్రూప్ యాక్సిడెంటల్ బీమా పథకాలు ఎంతగానో మృతుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకుంటున్నాయని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బెల్లంకొండ రాంచందర్‌గౌడ్, సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీకాంత్, ఆర్ఎస్ఐ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలి

ప్రజల ఫిర్యాదులపై పోలీస్ అధికారులు సత్వరమే స్పందించాలని ఎస్పీ రాహుల్ హెగ్డే బీకే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించిన అర్జీలను స్వీకరించి, మాట్లాడారు. న్యాయం కోసం పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులకు భరోసా కల్పించాలన్నారు.

ప్రజాస్వామ్యంపై ఆర్ఎస్ఎస్, బీజేపీ దాడి

- కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన



కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

సూర్యాపేట టౌన్, జనవరి 22 : ఏఐసీసీ సభ్యుడు రాహుల్‌గాంధీపై ఆర్ఎస్ఎస్, బీజేపీ కార్యకర్తలు చేసిన దాడి ప్రజాస్వామ్యంపై చేసిన దాడి అని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ అన్నారు. దాడికి నిరసనగా సోమవారం జిల్లా కేంద్రంలోని కొత్తబస్టాండ్ నుంచి గాంధీ బొమ్మ వరకు కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించి, మాట్లాడారు. దేశాన్ని సమైక్యంగా ఉంచాలని రాహుల్‌గాంధీ ఇటీవల మణిపూర్ నుంచి భారత్ జోడో న్యాయ్‌యాత్ర చేపట్టారని గుర్తు చేశారు. అస్సాం రాష్ట్రంలోని సోనిత్‌పూర్‌లో ఆర్ఎస్ఎస్, బీజేపీ కార్యకర్తలు యాత్రకు వస్తున్న ఆదరణ చేసి ఓర్వలేక దాడులకు ప్రయత్నించడం దుర్మార్గ చర్యగా అభివర్ణించారు. ప్రధాని నరేంద్రమోదీ కేవలం ఎన్నికల సమయంలో మతాలు, కులాలను ప్రభావితం చేసేలా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను మోసం చేస్తున్నాడని మండిపడ్డారు. దేశ అభివృద్ధి, ప్రజా సమస్యలపై ఏమాత్రం దృష్టి సారించని కేంద్ర ప్రభుత్వంపై ప్రజలు తిరగబడటం ఖాయమన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు అబ్దుల్ రహీం, కోతి గోపాల్‌రెడ్డి, చింతమళ్ల రమేష్, చెంచల శ్రీనివాస్, ఆలేటి మాణిక్యం, పడిదల రమికుమార్, శనగాని రాంబాబు గౌడ్, నాగుల వాసు, నాగరాజుగౌడ్, నరేందర్‌నాయుడు పాల్గొన్నారు.

నేరేడుచర్ల చైర్మన్‌పై నేడు అవిశ్వాస సమావేశం

నేరేడుచర్ల, జనవరి 22 : నేరేడుచర్ల మునిసిపల్ చైర్మన్ జయబాబుపై నేడు అవిశ్వాస తీర్మానం పెట్టనున్నారు. ఉదయం 11 గంటలకు మునిసిపల్ కార్యాలయంలో హుజూర్‌నగర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి సమావేశం ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా చైర్మన్, వైస్‌చైర్మన్లపై అవిశ్వాస నోటీసు ఇచ్చినప్పటికీ 13వ వార్డు కౌన్సిలర్ చల్లా శ్రీలతా రెడ్డి కౌన్సిలర్ పదవికి, వైస్‌చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. దీంతో చైర్మన్‌పై మాత్రమే అవిశ్వాసం పెట్టనున్నారు. మొత్తం 15 మంది సభ్యులలో శ్రీలతారెడ్డి రాజీనామాతో 14మంది సభ్యులలో చైర్మన్ మినహా మిగిలిన 13మంది సభ్యులు క్యాంప్‌నకు వెళ్లారు. నేటి ఉదయం నేరుగా వారు మునిసిపల్ కార్యాలయానికి చేరుకోనున్నారు. అవిశ్వాస తీర్మానం నెగ్గిన క్రమంలో చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నిక కోసం రాష్ట్ర ఎన్నికల సంఘానికి నివేదిక పంపిస్తామని ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. కేవలం అవిశ్వాస తీర్మానం మాత్రమే పెడతామన్నారు. అవిశ్వాసం నెగ్గిన క్రమంలో జిల్లా ఉన్నతాధికారులలో ఎవరో ఒకరు మునిసిపల్ ఇన్‌చార్జి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది. నేరేడుచర్లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీబందోబస్తు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు.





సమావేశంలో మాట్లాడుతున్న కంబాల శ్రీనివాస్

కేంద్ర ప్రభుత్వం రైతులపై కేసులను ఎత్తివేయాలి

హుజూర్‌నగర్, జనవరి 22 : రైతులపై కేంద్రంలో మోదీ ప్రభుత్వం పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని, రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దుచేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్, సంయుక్త కిసాన్‌మోర్చా(ఎస్‌కేఎం) నాయకులు పల్లె వెంకటరెడ్డి, కాకి అజయ్‌రెడ్డి కోరారు. సోమవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన అఖిలపక్షాల సమావేశంలో వారు మాట్లాడారు. రైతు ఉద్యమ సమయంలో ప్రధాని లిఖిత పూర్వకంగా ఇచ్చిన హామీలు అమలుచేయాలని డిమాండ్ చేశారు. పంటలకు మద్దతు ధర గ్యారెంటీ చట్టం అమలుచేయాలని, రుణవిముక్తి చట్టం చేయాలని, పంటల బీమా పథకాన్ని సవరించి అమలు చేయాలన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు కోడ్‌లను రద్దు చేయాలన్నారు. కేంద్రం 29 కార్మిక చట్టాలను, 4 కోడ్‌లుగా మార్చి అమలు చేసేందుకు పూనుకోవడం బరితెగింపు చర్యగా అభివర్ణించారు. ఈ నెల 26న హుజూర్‌నగర్‌లో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ట్రాక్టర్లు, ఇతర వాహనాలతో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహిస్తామన్నారు. ఈ ర్యాలీని విజయవంతం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ తీరుతో దేశంలోని పేదలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక చర్యలకు ప్రభుత్వం పాలుపడుతోందన్నారు. కార్యక్రమంలో ఇందిరాల వెంకటేశ్వర్లు, శీలం శ్రీను, జక్కుల రమేష్, బ్రహ్మం, చంద్రం, నాగయ్య, సైదులు, హుస్సేన్, ఉపేందర్, కనకారావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రైళ్లపై రాళ్లు విసిరి
కేసుల బారిన పడొద్దు

భువనగిరి టౌన్, జనవరి 22: రైళ్లపై రాళ్లు విసిరి కేసుల బారిన పడొద్దని రైల్వే ఇన్‌స్పెక్టర్ వెంకట్రాం అన్నారు. యాదాద్రిభువనగిరి జిల్లాకేంద్రంలోని హాస్టల్‌లో విద్యార్థులకు సోమవారం నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైల్వే ఆస్తులకు నష్టం చేసినా, నడుస్తున్న రైళ్లపై రాళ్లు విసిరినా భవిష్యత్తుకు ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు. రైల్వే ఆస్తులన్నీ భారత ప్రజలవని గుర్తించాలన్నారు. ఉద్దేశపూర్వకంగా లేదా ఉత్సాహం కోసం రైల్వే ఆస్తులకు నష్టం చేసినా, ప్రయత్నించినా కఠిన చర్యలు తప్పవన్నారు. దుందుడుకు చర్యలకు పాల్పడి భవిష్యత్తును పాడు చేసుకోవద్దని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో రైల్వే ఎస్ఐ సాలకమ్మ ఉన్నారు.

లింగబలిజల అభివృద్ధికి కృషి అభినందనీయం

రామగిరి, జనవరి 22: వీరశైవ లింగాయత్ లింగబలిజల అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పటోల సంఘమేశ్వర్, గౌరవ అధ్యక్షుడు శివశ్రీ అన్నారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగిన దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పొగాకు నాగరాజుకు బసవరత్న అవార్డు అందజేశారు. సంఘం బలోపేతానికి కృషి చేస్తానని నాగరాజు తెలిపారు.

హరిహరులకు విశేష పూజలు



లక్ష్మీనృసింహుల నిత్యతిరుకల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, జనవరి 22: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో సోమవారం హరిహరులకు విశేష పూజలు సంప్రదాయరీతిలో కొనసాగాయి. స్వయంభూ పంచలక్ష్మీనారసింహుడికి శ్రీవైష్ణవ పాంచరాత్రాగమ శాస్త్రరీతిలో, అనుబంధ శివాలయంలో కొలువుదీరిన రామలింగేశ్వరుడికి, స్ఫటిక మూర్తులకు శైవాగమ పద్ధతిలో నిత్యవిధి కైంకర్యాలను నిర్వహించారు. ప్రభాత వేళ సుప్రభాతంతో లక్ష్మీనృసింహుడిని మేల్కొలిపిన పూజారులు గర్భాలయంలోని మూలమూర్తులను సువర్ణ ప్రతిష్టా అలంకారమూర్తులను వేదమంత్ర పఠనాలతో పంచామృతాభిషేకం జరిపి తులసీదళాలతో అర్చించారు. అష్టభుజి ప్రాకార మండపంలో లక్ష్మీనృసింహుడిని దివ్యమనోహరంగా అలంకరించిన ఆచార్యులు విశ్వక్సేనుడికి తొలి పూజలతో సుదర్శన నారసింహ హోమం, నిత్య తిరుకల్యాణోత్సవాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. కొండపైన శివాలయంలో పర్వతవర్ధినీ సమేత రామలింగేశ్వరుడిని, ముఖమండపంలోని స్ఫటిక మూర్తులను అర్చకులు వేదమంత్ర పఠనాలు, మంగళవాయిద్యాల నడుమ పంచామృతాలతో అభిషేకించారు. శివపార్వతుల సహస్రనామ పఠనాలతో బిల్వపత్రార్చనలు నిర్వహించారు. సాయంత్రం వేళ ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్ల అలంకార వెండి జోడు సేవలు, శివాలయంలో శివపార్వతుల ఉత్సవమూర్తులను పట్టువస్త్రాలు, బంగారు, ముత్యాల ఆభరణాలతో దివ్యమనోహరంగా అలంకరించి తిరువీధుల్లో సేవోత్సవం నిర్వహించారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ.23,96,665 ఆదాయం సమకూరినట్లు దేవస్థాన అధికారులు తెలిపారు.



స్ఫటికమూర్తులకు హారతి నివేదిస్తున్న అర్చకుడు

విషజ్వరాల నివారణకు చర్యలు

● పార్వతీపురం గ్రామాన్ని సందర్శించిన నల్లగొండ డీఎంహెచ్‌వో ● రక్త నమూనాలు సేకరించిన వైద్య సిబ్బంది



వైద్య శిబిరంలో మాట్లాడుతున్న నల్లగొండ డీఎంహెచ్‌వో కొండల్‌రావు



జ్వర పీడితుల నుంచి రక్తం సేకరిస్తున్న వైద్య సిబ్బంది

నిడమనూరు, జనవరి 22: నల్లగొండ జిల్లా నిడమనూరు మండలంలోని పార్వతీపురంలో విష జ్వరాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని డీఎంహెచ్‌వో కొండల్‌రావు తెలిపారు. సోమవారం ఆయన గ్రామాన్ని సందర్శించి జ్వరాలతో బాధపడుతున్న బాధితులను పరామర్శించారు. విష జ్వరాల నివారణ కోసం గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. బాధితుల నుంచి రక్త నమూనాలు సేకరించారు. విష జ్వరాలు వ్యాపించడానికి గల కారణాలు వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో వైద్య సిబ్బందితో పర్యటించి నీటిని పరిశీలించారు. నిల్వ ఉన్న నీటిలో లార్వాను అరికట్టేందుకు ఆయిల్ బాల్స్ వదిలారు. వీధుల్లో పేరుకుపోయిన చెత్త చెదారాన్ని తొలగించారు. గ్రామంలో దోమల నివారణ కోసం తరచూ ఫాగింగ్ చేయాలని డీఎంహెచ్‌వో అధికారులకు సూచించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పారిశుధ్యం లోపించడంతోనే కాల్వల్లోని నీటిలో లార్వా వ్యాప్తి చెంది, దోమలు చేరి విష జ్వరాలు ప్రబలాయని నిర్ధారించారు. జ్వరాలతో గ్రామంలో ఎవరూ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసం లేదని, గ్రామస్తులకు చేపట్టిన రక్త పరీక్షల్లో ఒకరికి మాత్రమే డెంగీ లక్షణాలు కనిపించాయన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డిప్యూటీ డీఎంహెచ్‌వో కేశ రవి, జిల్లా మలేరియా అధికారి రుద్రాక్షి దుర్గయ్య, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి, మండల వైద్యాధికారి మాధవ్‌కుమార్, ఎంపీవో రామలింగయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంకతి సత్యం, సర్పంచ్ వంకా బ్రహ్మన్న, ఉప సర్పంచ్ తిరుపతయ్యాచారి, వైద్య సిబ్బంది కీరిభాయి, వెంకయ్య, పంచాయతీ కార్యదర్శులు కిషన్, పవిత్ర, జానయ్య ఉన్నారు.

లైంగిక దాడి కేసులో 20ఏళ్ల జైలు శిక్ష

సూర్యాపేట లీగల్, జనవరి 22: బాలికపై లైంగికదాడి చేసిన కేసులో నిందితుడికి 20సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.60 వేల జరిమానా విధిస్తూ సూర్యాపేట మొదటి జిల్లా అదనపు జడ్జి ఎస్. అమరావతి సోమవారం తీర్పు చెప్పారు. సూర్యాపేట జిల్లా మోతె మండలం రామాపురంతండాకు చెందిన గంట మహేష్ మైనర్ బాలికను ప్రేమ పేరుతో వేధిస్తున్నాడు. దీంతో బాలిక తిరస్కరించింది. ఇంట్లో ఒంటరిగా ఉన్న బాలికపై లైంగికంగా దాడి చేశాడు. తర్వాత బాలికను తీసుకొని పెనుగ్రంచిప్రోలు, ఆ తర్వాత ఉర్లుగొండ గ్రామంలోని నర్సింహ్మస్వామి దేవాలయంలో 2021 డిసెంబరు 27వ తేదీన బాలికను బలవంతంగా పెళ్లి చేసుకున్నాడు. ఇంటర్మీడియట్ చదువుతున్న తన కూతురు కన్పించడం లేదని బాధితురాలి తండ్రి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అప్పటి ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, అప్పటి సీఐ ఆంజనేయులు నిందితుడిపై అభియోగ పత్రం దాఖలు చేశారు. 10మంది సాక్షులను విచారించిన కోర్టు పోస్కో చట్టం కింద, బాల్య వివాహ చట్టంలోని వివిధ సెక్షన్ల కింద నిందితుడు గంట మహేష్‌కు 20ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ.60 వేల జరిమానా విధించారు. జరిమానాలో రూ.50 వేలు బాధితురాలికి చెల్లించాలని కోర్టు తీర్పు చెప్పింది.

డీసీఎంలలో తరలిస్తున్న పశువుల పట్టివేత

కోదాడ రూరల్, జనవరి 22: డీసీఎంలలో పశువులను అక్రమంగా తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మేళ్లచెర్వు నుంచి హైదరాబాద్‌కు రెండు డీసీఎం వాహనాల్లో 98పశువులను తరలిస్తుండగా మండలంలోని గుడిబండ గ్రామంలో పట్టుకున్నారు. పట్టుకున్న పశువులను గోశాలకు తరలించారు.

చికిత్సపొందుతూ బాలిక మృతి

తుంగతుర్తి, జనవరి 22 : చికిత్సపొందుతూ వ్యక్తి మృతిచెందాడు. మండల పరిధిలోని ఏనుకుంట తండాలో ఈ నెల 17వ తేదీన సిలిండర్ పేలి ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనలో గాయపడిన తండాకు చెందిన బానోతు జోష్ణ(10) గాంధీ ఆస్పత్రిలో చికిత్సపొందుతూ సోమవారం మృతిచెందింది.

అరెస్టు భయంతో మహిళ ఆత్మహత్య

● హనుమకొండలో ఓ వ్యక్తి వద్ద రూ.లక్ష తీసుకుని పరారీ

● బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు

దేవరకొండ, జనవరి 22: పోలీసులు అరెస్టు చేస్తారనే అవమానం, భయంతో ఓ మహిళ బలవన్మరణానికి పాల్పడింది. సోమవారం నల్లగొండ జిల్లా దేవరకొండలో ఈ సంఘటన జరిగింది. ఎస్ఐ సతీష్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. దేవరకొండకు చెందిన బూషరాజు కళమ్మ, వెంకటయ్య దంపతులకు ఇద్దరు కుమారులు, కుమార్తె రాణి(21) ఉన్నారు. వెంకటయ్య మూడు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా, కుమారులు, కళమ్మ కూలి పని చేసు కుంటూ జీవిస్తున్నారు. రాణికి రెండుసార్లు వివాహం కాగా భర్తలను వదిలేసింది. కొంతకాలంగా హనుమకొండ జిల్లాకేంద్రంలోని ఓ హాస్టల్‌లో ఉంటూ అక్కడే ఓ వస్త్ర దుకాణంలో పనిచేస్తూ జీవనం సాగించేది. రాణికి హనుమకొండలో సుమన్ అనే వ్యక్తితో పరిచయం కాగా, అతని వద్ద రూ.లక్ష నగదు, తులం బంగారం తీసుకుని ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి స్వగ్రామం చేరుకుంది. దీంతో సుమన్ ఈ నెల 18వ తేదీన హనుమకొండ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, 20వ తేదీన అక్కడి పోలీసులు దేవరకొండకు వచ్చారు. నగదు తీసుకున్న ఘట నపై కేసు నమోదైందని, హనుమకొండకు రావాలని ఆమెకు చెప్పి వెళ్లిపోయారు. పోలీసులు అరెస్ట్ చేస్తారన్న భయం, అవమానంతో చనిపోతానని ఈ నెల 21వ తేదీన రాణి తల్లికి చెప్పినా ఆమె నమ్మ లేదు. సోమవారం ఉదయం ఇంట్లో టీ తాగిన తర్వాత బెడ్‌రూంలోకి వెళ్లిన రాణి చున్నీతో ఉరివేసుకుంది. కుమార్తె గది నుంచి రాకపో వడంతో అనుమానం వచ్చిన తల్లి, కుటుంబసభ్యులు తలుపు తట్టి చూడగా అప్పటికే రాణి మృతిచెందింది. కుటుంబ సభ్యులు పోలీ సులకు సమాచారం ఇచ్చారు. రాణి తల్లి కళమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు.

పెళ్లికావడం లేదని మనస్తాపంతో..

కోదాడ రూరల్: పెళ్లికావడం లేదని మనస్తాపంతో యువతి ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా కోదాడ మండలంలోని కాపుగల్లు గ్రామంలో జరిగింది. ఏఎస్ఐ వెంకటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. వ్యవసాయం చేసుకుంటూ జీవించే యరగాని కామేశ్వర్‌రావు కుమార్తె హరిలీల(24) తనకు పెళ్లి కావడం లేదని మనస్తాపంతో ఆదివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో క్రిమిసంహారక మందు తాగింది. దీంతో విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు ఆమెను వెంటనే కోదాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం అక్కడి నుంచి ఖమ్మం తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందింది. తండ్రి కామేశ్వర్‌రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ తరలించినట్లు తెలిపారు.

శుభకార్యానికి వెళ్తూ అనంత లోకాలకు



నాగరాణి, యశ్వంత్(ఫైల్)

అనంతగిరి, జనవరి 22: ఫంక్షన్‌కు బైక్‌పై వెళ్తుండగా లారీ ఢీకొనడంతో ఇద్దరు మృతిచెందారు. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం శాంతినగర్ వద్ద సోమవారం జరిగింది. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. హుజూర్‌నగర్ మండలంలోని మాధవరాయనిగూడెం గ్రామానికి చెందిన పుట్టపాక నర్సింహారావు ప్రభుత్వ ఉపాధ్యాయుడు. ఖమ్మంలో ఫంక్షన్ ఉండడంతో భార్య నాగరాణి(35), అక్క కొడుకు మోదాల యశ్వంత్(8)తో కలిసి బైక్‌పై ఖమ్మం బయలుదేరారు. కోదాడ నుంచి ఖమ్మం వెళ్తున్న లారీ మండలంలోని శాంతినగర్ వద్ద బైక్‌ను ఢీకొంది. దీంతో నాగరాణి, యశ్వంత్ అక్కడికక్కడే మృతిచెందారు. నర్సింహారావుకు స్వల్ప గాయాలయ్యాయి. నర్సింహారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మాధవరాయనిగూడెంలో విషాదఛాయలు

హుజూర్‌నగర్: మండల పరిధిలోని మాధవరాయనిగూడెంకు చెందిన పుట్టపాక నాగరాణి(35), ఆమె అక్క కుమారుడు మోదాల యశ్వంత్(8) మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మాధవరాయనిగూడెంకు చెందిన పుట్టపాక నర్సింహారావు, ఆయన భార్య నాగరాణి ఇద్దరు కలిసి నర్సింహారావు చెల్లెలు ఖమ్మంలో ఉంది. ఫంక్షన్‌కు ఖమ్మం వెళుతుండగా నాగరాణి అక్క కుమారుడైన యశ్వంత్ తాను కూడా పిన్ని బండి ఎక్కి వస్తానని చెప్పడంతో యశ్వంత్‌ను బైక్‌పై ఎక్కించుకుని వెళ్లారు. అనంతగిరి మండలం శాంతినగర్ వద్ద బైక్‌ను లారీ ఢీకొనడంతో నాగరాణి, యశ్వంత్ మృతిచెందారు. సోమవారం మధ్యాహ్నం మృతదేహాలను మాధవరాయనిగూడెం తరలించగా మొదట యశ్వంత్ అంత్యక్రియలు నిర్వహించారు. అనంతరం నాగరాణి అంత్యక్రియలు పూర్తి చేశారు.

కంప్రెషర్ ట్రాక్టర్ అదుపుతప్పి డ్రైవర్



బోల్తా పడిన ట్రాక్టర్, ప్రవీణ్(ఫైల్)



దేవరకొండ: కంప్రెషర్ ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తాపడి డ్రైవర్ మృతిచెందాడు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా దేవరకొండ మండలంలోని తూర్పుపల్లిలో సోమవారం జరిగింది. ఎస్ఐ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం... కొండమల్లేపల్లి మండలం దోన్యాల గ్రామానికి చెందిన ఇరగదిండ్ల ప్రవీణ్ (24) ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. సోమవారం కొమ్మరి లక్ష్మయ్య ఫోన్ చేసి కంప్రెషర్ ట్రాక్టర్ నడిపేందుకు రమ్మనడంతో పనికి వెళ్లాడు. ట్రాక్టర్ తీసుకొని వెళ్తుండగా తూర్పుపల్లి వద్ద కంప్రెషర్ ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడడంతో ప్రవీణ్ అక్కడికక్కడే మృతిచెందాడు. ప్రవీణ్‌కు భార్య అరుణ, కూతురు ఉంది. అరుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మిర్యాలగూడలో జోరుగా గోవా మద్యం దందా

● అడ్డదారిలో తరలింపు ● బెల్టుషాపుల్లో యథేచ్ఛగా విక్రయాలు ● తరుచూ పట్టుపడుతున్న గోవా మద్యం సీసాలు



మిర్యాలగూడలో గోవా మద్యంతో పట్టుబడిన నిందితులు

మిర్యాలగూడ అర్బన్, జనవరి 22: విహారయాత్రల మాటున గోవా మద్యం సీసాలు రాష్ట్ర సరిహద్దుదాటి వస్తున్నాయి. కొందరు యువకులు ముఠాగా ఏర్పడి గోవా మద్యం దందా సాగిస్తున్నట్లు తెలుస్తోంది. ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల సరిహద్దు చెక్‌పోస్టుల్లో అధికారుల కంటపడకుండా అడ్డదారిలో తెచ్చిన మద్యాన్ని ఆర్డర్లపై మద్యం ప్రియులకు సరఫరా చేస్తున్నారు. ఈ ప్రాంతంలోని వైన్స్‌షాపుల్లో లభించే బ్రాండెడ్ మద్యం బాటిళ్ల కంటే చౌకధరకు లభించడమేగాక పాత లిక్కరు కావడంతో మద్యం ప్రియుల నుంచి మంచి డిమాండ్ లభిస్తోంది. దీనిని సొమ్ముచేసుకునేందుకు మిర్యాలగూడ పట్టణంలోని శివారుకాలనీలకు చెందిన కొందరు వ్యక్తులు గోవా మద్యాన్ని విక్రయిస్తున్నారు. దీంతో మిర్యాలగూడ పట్టణం గోవా మద్యానికి కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ఆంధ్రా సరిహద్దుకు సమీపంలో ఉన్న పట్టణం నుంచి జిల్లాలోని పలు ప్రాంతాలకు గోవా మద్యం సరఫరా జరుగుతున్నట్లు సమాచారం. గత కొద్ది నెలలు గుట్టుగా సాగిపోతున్న నాన్‌డ్యూటీ పేయిడ్ లిక్కర్ దందా మూడుపువ్వులు ఆరుకాయలన్న చందంగా విరాజిల్లుతోంది. ఎన్‌డీపీలిక్కర్ బెల్టుషాపుల్లో లభిస్తున్న తీరు అందుకు నిదర్శనం. రాష్ట్రప్రభుత్వానికి లిక్కర్ అమ్మకం ద్వారానే ప్రధానంగా ఆదాయం సమకూరుతోంది. దీంతో గతంలో కంటే 2023- 25 మద్యం పాలసీలో ప్రాంతీయ జనాభాను పరిగణించి కొత్తగా వైన్స్‌షాపులను కేటాయించారు.

రూ.35వేల విలువైన గోవా మద్యం పట్టివేత

గోవా నుంచి అక్రమంగా మద్యం తెచ్చి నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో విక్రయిస్తున్న ఇద్దరిని ఎక్సైజ్‌పోలీసులు అరెస్టు చేశారు. ఎక్సైజ్ సీఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... మిర్యాలగూడ పట్టణంలోని అశోక్‌నగర్, గాంధీనగర్‌లో ఆబ్కారీ పోలీసులు సోమవారం తనిఖీలు నిర్వహించారు. అశోక్‌నగర్‌కు చెందిన శివనాగేందర్, గాంధీనగర్‌కు చెందిన దేవేందర్ గోవా మద్యాన్ని తీసుకవచ్చి అక్రమంగా నిల్వచేసినట్లు గుర్తించారు. వారి నుంచి గోవాలో విక్రయించే వివిధ బ్రాండ్లకు చెందిన 13 ఫుల్‌బాటిళ్లు, 60ఎంఎల్ మోతాదులోని 17బాటిళ్లు, 50ఎంఎల్ మోతాదులోగల నాలుగు బాటిళ్లను నాన్ డ్యూటీపేయిడ్ లిక్కర్‌గా గుర్తించి సీజ్ చేశారు. స్వాధీనం చేసుకున్న మద్యం విలువ సుమారు రూ.35వేలు ఉంటుందని సీఐ తెలిపారు. నాన్‌డ్యూటీ పేయిడ్‌లిక్కర్‌ను అక్రమంగా నిల్వ చేసిన ఇద్దరు నిందితులపై కేసు నమోదుచేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. గోవా మద్యం విక్రయాలను అరికట్టేందుకు వాడపల్లి, నాగార్జునసాగర్‌లోని రాష్ట్రసరిహద్దు చెక్‌పోస్టుల వద్ద నిఘా పెంచినట్లు తెలిపారు.

ఆటో బోల్తా.. నలుగురికి గాయాలు

భువనగిరి టౌన్, జనవరి 22: గుర్తుతెలియని వాహనం ఆటోను వెనుకనుంచి ఢీ కొట్టడంతో బోల్తా పడి నలుగురికి గాయాలయ్యాయి. ఈ సంఘటన యాదాద్రిభువనగిరి జిల్లాకేంద్రంలో సోమవారం జరిగింది. మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన చింతల జహంగీర్, భువనగిరి సావిత్రమ్మ ఆటోలో హైదరాబాద్ నుంచి భువనగిరి వైపునకు వస్తుండగా గుర్తుతెలియని వాహనం వెనుక నుంచి వచ్చి ఆటోను పట్టణ శివారులో ఢీ కొట్టింది. దీంతో ఆటో అదుపుతప్పి పల్టీ కొట్టి రోడ్డు పక్కనే ఉన్న గుంతల్లోకి దూసుకెళ్లడంతో వారిని ఆటోలో ప్రయాణిస్తున్న వారిద్దరితో పాటు మరో ఇద్దరికి స్వల్పగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు, బాధితులను జిల్లా ఆసుపత్రికి తరలించారు.

మూతపడిన పాఠశాలలను ప్రారంభించాలి

రామగిరి, జనవరి 22: నల్లగొండ జిల్లాలోని హరిజన, గిరిజన ఆవాస ప్రాంతాల్లో మూతపడిన పాఠశాలలను పునఃప్రారంభించాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొంపెల్లి భిక్షపతి కోరారు. సంఘం ఆధ్వర్యంలో సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరికి వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు మేడే రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉదావత్ లచ్చిరామ్, చండూరు, మునుగోడు మండలాల అధ్యక్ష కార్యదర్శులు ఈసం రాంబాబు, ఎర్రోల యాదగిరి, సంకు లింగయ్య, బాలస్వామి, వేముల సైదులు, చందపాక నరేష్, తదితరులు ఉన్నారు.

డ్వాబ్ కార్యాలయంపై దాడి

నల్లగొండ టౌన్, జనవరి 22: నల్లగొండ జిల్లాకేంద్రంలోని గొల్లగూడలో ఉన్న డ్వాబ్ కార్యాలయంపై గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం ఉదయం దాడికి పాల్పడ్డారు. డ్వాబ్ కార్యాలయంపై చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డ్వాబ్ ప్రధాన కార్యదర్శి పొనుగోటి చొక్కారావు స్థానిక టూటౌన్ పోలీస్‌స్టేషనలో ఫిర్యాదుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్వాబ్ సంస్థపై దాడికి పాల్పడి ఆస్తి నష్టం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దుండగుల నుంచి నష్టపరిహారం వసూలు చేసి ఇవ్వాలన్నారు. ఇకపై ఇలాంటి దాడులు పునరావృత్తం కాకుండా రక్షణ కల్పించాలని కోరారు.



డ్వాబ్ కార్యాలయంలో ధ్వంసం చేసిన ఫర్నిచర్

రాహుల్‌గాంధీ న్యాయ్‌యాత్రపై దాడి సిగ్గుచేటు



అస్సాం సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు

మోత్కూరు, జనవరి 22: ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ చేస్తున్న భారత్ జోడో న్యాయ్ యాత్రపై అస్సాంలోని సోనిత్‌పూర్ జిల్లాలో బీజేపీ గుండాలు దాడి చేయడం సిగ్గుచేటని కాం గ్రెస్ నాయకులు అన్నారు. దాడిచేయడాన్ని నిరసిస్తూ యాదాద్రిభువగిరి జిల్లా మోత్కూరు అంబేడ్కర్ చౌరస్తాలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్‌కాంగ్రెస్ జిల్లా కార్యదర్శులు మందుల సురేష్, కారుపోతుల వెంకన్న, మలిపెద్ది మల్లారెడ్డి, అవిశెట్టి కిరణ్, కొనతం నరేందర్‌రెడ్డి, అన్నెపు పద్మ, నిమ్మల శ్రీనివాస్, గుండు శ్రీను, తండ సత్తయ్య, సమీర్, సమ్మయ్య, నర్సింహ, లక్ష్మయ్య, జనార్ధన్, శేఖరాచారి పాల్గొన్నారు.

జైశ్రీరామ్.. జై శ్రీరామ్..

రామనామస్మరణతో మార్మోగిన ఆలయాలు - జిల్లాలో పలుచోట్ల శోభాయాత్రలు

(ఆంధ్రజ్యోతి న్యూస్‌నెట్‌వర్క్)

అయోధ్య రామమందిరంలో బాలరాముని ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా సోమవారం జిల్లాలోని పలు ఆలయాల్లో వేకువజాము నుంచే అర్చకులు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో ఆలయాలకు చేరుకుని పూజల్లో పాల్గొన్నారు. రామనామ స్మరణతో ఆలయాల్లో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. పలు ఆలయాల్లో సీతారామలక్ష్మణులకు ప్రత్యేకాలంకరణ చేసి దివ్యదర్శనం కోసం ఏర్పాట్లు చేశారు. భజనలు, కీర్తనలతో భక్తులు పరవశం పొందారు. అయోధ్యలో జరిగే బాలరాముని ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా తిలకించేందుకు భారీ ఎల్‌ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేశారు. శ్రీరాముని భక్తిపాటలతో ఆర్కెస్ట్రా, భజనలు, కోలాటాలు, రామకీర్తనలతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. పలు ఆలయాల్లో ఆలయ కమిటీల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. సాయంత్రం వీధుల్లో కోలాటాలు, డప్పు వాయిద్యాలతో స్వామివారి శోభాయాత్రను అంగరంగవైభవంగా నిర్వహించారు. చిన్నారులు శ్రీరాముడు, సీత, లక్ష్మణుడు, ఆంజనేయ, లవకుశ వేషధారణలో అలరించారు. ఆలయాల్లో నిర్వహించిన పూజల్లో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


జిల్లా కేంద్రంలోని విజయాంజనేయస్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న అర్చకులు


పెన్‌పహాడ్ మండలంలోని నాగులపాటిఅన్నారం గ్రామంలోని రామాలయంలో తోరణాలు కడుతున్న భక్తులు


హుజూర్‌నగర్‌లో హనుమాన్, సీతారామలక్ష్మణుల విగ్రహాలతో భక్తులు


సూర్యాపేటలో అన్నదానం చేస్తున్న రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి సోమనర్సయ్య


సూర్యాపేటలో ప్రత్యేక అలంకరణలో సీతారామచంద్రులు


ఆత్మకూర్(ఎస్)మండలంలోని కందగట్ల గ్రామంలో సీతారామాంజనేయ విగ్రహాలు


నడిగూడెం సాయి పబ్లిక్ స్కూల్‌లో విద్యార్థుల వేషధారణ








మోతెలోని రామాలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు


సూర్యాపేటలో పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు


కోదాడలోని శివాజీనగర్‌లో ప్రసాదాలు పంపిణీ చేస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు


నడిగూడెం రామలయంలో పూజల్లో పాల్గొన భక్తులు


హుజూర్‌నగర్‌లో శ్రీరాముని విగ్రహాల చెంత పూజల్లో పాల్గొన్న భక్తులు


త్యాగరాజగానసభలో మఠంపల్లికి చెందిన కళాకారుడు గుంటి పిచ్చయ్యను సన్మానిస్తున్న శ్రీకళావేదిక ప్రతినిధులు


మఠంపల్లిలో అన్నదాన కార్యక్రమానికి హాజరైన భక్తులు


నూతనకల్‌లో కరసేవకులను సన్మానిస్తున్న నాయకులు

దీపక్‌రావు మృతి బాధాకరం


మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి కుటుంబాన్ని పరామర్శిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

కోదాడ, జనవరి 22: కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు సోదరుడి కుమారుడు వేనేపల్లి దీపక్‌రావు మృతి బాధాకరమని వ్యవసాయ, కోఆపరేటివ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో దీపక్‌రావు మృతిచెందగా, కోదాడలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి నివాసంలో చందర్‌రావును పరామర్శించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, అల్తాఫ్ హుస్సేన్, గుండపునేని కొండల్‌రావు, సామినేని ప్రమీల రమేష్, అంబడికర్ర శ్రీనివాసరావు, కర్రి సుబ్బారావు, నాగేంద్రబాబు, రజనీకాంత్, కాళిదాసు వెంకటరత్నం పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయికి గడ్డిపల్లి పాఠశాల ప్రదర్శన ఎంపిక

గరిడేపల్లి, జనవరి 22: జిల్లా బాల వైజ్ఞానిక ప్రదర్శన 2023-24లో మండలంలోని గడ్డిపల్లి పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు మారం పవిత్ర ఆధ్వర్యంలో విద్యార్థుల చేసిన ప్రదర్శన రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. ప్రభుత్వం ఆన్‌లైన్‌లో నిర్వహించిన ఈ పోటీలో ఉపాధ్యాయురాలు ప్రవిత్ర మార్గదర్శకత్వంలో విద్యార్థులు నాలుగు ప్రదర్శనలు రూపొందించారు. గ్రీన్ సొల్యూషన్ ఫ ర్ పొల్యూషన్ అనే ప్రదర్శన రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పవిత్ర తెలిపారు.

సంప్రదాయబద్ధంగా నృసింహుని కల్యాణం

మఠంపల్లి, జనవరి 22: మండలంలోని మట్టపల్లి క్షేత్రంలో నృసిం హుని నిత్య కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈవో సిరికొండ నవీన్, అర్చకులు పాల్గొన్నారు.

పేదల మేలుకే ఆరు గ్యారెంటీ పథకాలు

అర్వపల్లి, తిరుమలగిరి రూరల్, నూతనకల్, జనవరి 22: పేదలకు మేలు చేయడానికి ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పథకాలను అమలు చేస్తుందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమవారం అర్వపల్లి మండలంలోని కొమ్మాల గ్రామంలో రూ.4.50లక్షలతో ఏర్పాటు చేసిన జిమ్ సెంటర్, మర్రిబాయి తండాలో రూ.5లక్షలతో నిర్మించే వంతెన పనులకు శంకుస్థాపన చేసి ఎమ్మెల్యే మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పేదలకు స్వేచ్ఛ లభించడంతో పాటు సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, అనురాధ, దరూరి యోగనందచార్యులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, పూర్ణచంద్రారెడ్డి, పాశం యాదవరెడ్డి, జీడి వీరస్వామి, రవీందర్‌నాయక్, బైరబోయిన మహారాజు, సురేష్, అవిలయ్య, కృష్ణమూర్తి, జాల నర్సయ్య, మీలా కృష్ణయ్య పాల్గొన్నారు.

● గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లను నిర్మించడానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. తిరుమలగిరి మండలంలోని మర్రికుంటతండా, కోక్యానాయక్‌తండా గ్రామాలకు నిర్మించే బీటీ రోడ్లకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. పేదల అభ్యున్నతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గత ప్రభుత్వం గ్రామీణ రోడ్లను పట్టించుకోలేదన్నారు. పదేళ్లు పరిపాలించిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఒక రేషన్‌కార్డు కూడా ఇవ్వలేదని, హామీలు ఇచ్చి కాలయాపన చేయడం మినహా, పనులు చేయలేదన్నారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రెండింటిని అమలుచేసిందని, మిగిలిన నాలుగు పథకాలను 100రోజుల్లో అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు దేవానాయక్, తారమ్మ, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

● ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రనాయక్, ఎమ్మెల్యే సామేల్ అన్నారు. నూతనకల్ మండలంలోని బిక్కుమళ్ల గ్రామంలో నిర్మించిన రామాలయం ద్వితీయ వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, జెన్నారెడ్డి వివేక్‌రెడ్డి, నాగం సుధాకర్‌రెడ్డి, అనూప్‌రెడ్డి, సర్పంచ్ బొల్లేపల్లి అశోక్ పాల్గొన్నారు.


అర్వపల్లి మండలం కొమ్మాల గ్రామంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

● రాహుల్‌గాంధీ చేపట్టిన జోడో యాత్రను అస్సాంలో బీజేపీ అల్లరి మూకలు అడ్డుకోవడం సిగ్గుచేటని ఎమ్మెల్యే సామేల్ అన్నారు. నూతనకల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు టి.అనురాధ, తీగల గిరిధర్‌రెడ్డి, మహేశ్వరం చంద్రకళవెంకటయ్య, ఎంపీటీసీ పన్నాల రమ మల్లారెడ్డి, కట్ట మల్లారెడ్డి, పచ్చిపాల వెంకన్న, లింగారెడ్డి పాల్గొన్నారు.

● సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఎమ్మెల్యే సామేల్ అన్నారు. నూతనకల్ మండలంలోని బిక్కుమళ్ల గ్రామంలో పీఆర్‌టీయూ టీఎస్ క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో జ్యోతుల చంద్రశేఖర్, రామలింగారెడ్డి, దనావత్ శివయ్య, మేడిపల్లి శ్రీనివాస్, చౌగాని వెంకయ్య, గుండగాని శ్రీనివాస్, సోమయ్య పాల్గొన్నారు.

ఫిబ్రవరిలో నీటి విడుదలకు సన్నాహాలు

నేరేడుచర్ల, జనవరి 22: సాగర్ ఎడమకాల్వ పరిధిలోని అన్ని మేజర్లకు ఫిబ్రవరిలో నీటిని విడుదల చేసేందుకు అవకాశాలు ఉన్నాయి. .హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గెలు పొందిన ఉత్తమ్‌కు భారీ నీటి పారుదల దక్కడంతో ఈ ఆశ మరింత పెరిగింది. సాగర్‌లో నీరు లేక పోవడం, ఆంధ్ర పాలకులు నీటిని తరచూ తరలిస్తుండడం వివాదాస్పదంగా మారింది. నియోజకవర్గంలో నీరు లేక నేల నెర్రలు ఇచ్చింది. భూగర్భజలాలు అడుగంటాయి. బోర్లు మూగ బోయాయి. బావుల్లో జలాలు ఊరడంలేదు. దీంతో రైతులు ఆశలు రోజు రోజుకు ఆశలు ఆవిరవుతున్నాయి.

ఈ విషయమై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో పాలకవీడు ఎంపీపీ భూక్యాగోపాల్, బెట్టెతండా సర్పంచ్ మోతీలాల్ ఇటీవల మాట్లాడారు. నీటి విడుదలకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఈ నేతలు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటలనో ఉండటంతో, ఆయన వచ్చాక నీటి విడుదలపై స్పష్టమైన ఆదేశాలు ఇస్తారని తెలిసింది.

ఇంగ్లిష్ ఒలంపియాడ్‌లో విద్యార్థుల ప్రతిభ

కోదాడ టౌన్, జనవరి 22: సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ నిర్వహించిన ఇంటర్నేషనల్ ఇంగ్లిష్ ఒలంపియాడ్ పరీక్షల్లో పట్టణానికి చెందిన జయ స్కూల్ విద్యార్థులు బంగారు పతకాలు సాధించారని ఆ పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు. సోమవారం పాఠశాలలో విద్యార్థులను అభినందించి మాట్లాడారు. కార్యక్రమంలో బింగి జ్యోతి, జల్లా పద్మ, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

నాలుగు రెస్టారెంట్లకు రూ.16,500 జరిమానా


హుజూర్‌నగర్ రూరల్, జనవరి 22: పట్టణంలోని నాలుగు రెస్టారెంట్లకు జరిమానా విధించినట్లు మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మునిసిపల్ అధికారులు సోమవారం ఆకస్మికంగా పలు హోటళ్లు, రెస్టారెంట్లను తనిఖీ చేసి మాంసం, ఇతర ఆహార పదార్థాలను పరిశీలించారు. అపరిశుభ్ర వాతావరణంలో ఆహార పదార్థాలు, కోడిగుడ్లు, మాంసం ఉన్నట్లు గుర్తించి, నాలుగు రెస్టారెంట్లకు రూ.16,500 జరిమానాలు విధించారన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ మెరిగె అశోక్, ఇందిరాల సీతారాములు, పద్మ, శ్రీనివాస్, మల్లేష్, వీరయ్య, పాల్గొన్నారన్నారు.

పేదల పక్షపాతి లెనిన్

కోదాడ టౌన్, జనవరి 22: పేదల పక్షపాతి లెనిన్ అని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ రైతుకూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వక్కవంతుల కోటేశ్వరరావు అన్నారు. సోమవారం పట్టణంలోని లాల్ బంగ్లాలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మహోపాధ్యాయుడు లెనిన్ శత వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. లెనిల్ రచనల విప్లవకారులకు దిక్సూచిగా నిలిచాయన్నారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య, అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి, నవీన్, వి.నరసింహారావు, డి.రవి, నాగయ్య, కామల్ల శ్రీను, అలుగుబెల్లి సత్యనారాయణరెడ్డి, నూకల చంద్రం, మురళి, కొండలు, ఖాసిం, వీరబాబు పాల్గొన్నారు.

'మోదీ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలి'

కోదాడ రూరల్, జనవరి 22: ప్రధాని మోదీ సారథ్యంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు కార్మికులు, కర్షకులు ఐక్యతతో వ్యతిరేకించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ముల్కలపల్లి రాములు కోరారు. సోమవారం పట్టణంలోని సుందరయ్య భవన్‌లో జరిగిన కార్మిక, కర్షక ఐక్య సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్ట రక్షణ కోసం వ్యవసాయ కార్మికులందరూ ఉద్యమించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 26న జరిగే నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, సీఐటీయూ జిల్లా నాయకుడు మిట్టగణుపుల ముత్యాలు, దేవర వెంకటరెడ్డి, నాగటి రాములు, జానయ్య, రామకృష్ణారెడ్డి, సయ్యద్ హుస్సేన్ పాల్గొన్నారు.



సూర్యాపేట టౌన్: గుంటూరు కారం సినిమాలో విలన్ల పాత్రలకు మార్క్స్, లెనిన్ పేర్లు పెట్టడం సరికాదని ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు ఏడెల్లి శ్రీకాంత్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ధర్మభిక్షం భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సినిమాలో అసభ్యకరంగా రాసిన మడత కుర్చీ పాటను, విప్లవకారుల పేర్లను తొలగించి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని, లేనట్లయితే ఆ సినిమా ప్రదర్శిస్తున్న థియేటర్ల ఎదుట ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు తాళ్ల సైదులు, గుబ్బా హరికృష్ణ, నిమ్మల శేఖర్, రవి పాల్గొన్నారు.

సూర్యాపేట అర్బన్: ఖమ్మంలో ఫిబ్రవరి 11, 12తేదీల్లో నిర్వహించే రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముప్పాని కృష్ణారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో మహాసభల పోస్టర్లు ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ముత్తయ్య, భిక్షం, కృష్ణవేణి, సుభాణి, పూలన్, రామనర్సయ్య, వీరన్న పాల్గొన్నారు.

పెన్‌పహాడ్: బీజేపీ మత రాజకీయాలను తిప్పి కొట్టి, భారత లౌకిక ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని భక్తాళాపురం గ్రామంలో నిర్వహించిన సీపీఎం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రామమందిరాన్ని మోదీ ప్రారంభించడం సరికాదన్నారు.కార్యక్రమంలో శ్రీరాములు, వీరయ్య, అడివయ్య, రమేష్, సైదులు, కిరణ్, రామకృష్ణ పాల్గొన్నారు.

● ప్రభుత్వ పాఠశాలల విద్యుత్ వినియోగం కేటగిరి రెండులో ఉన్నందున విని యోగించక పోయినా అధిక విద్యుత్ బిల్లులు వస్తున్నాయని, గిరిజన ఉపాధ్యయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ధరావత్ వస్రాం నాయక్ అన్నారు. పెన్‌పహాడ్‌లో విలేకరులతో ఆయన మాట్లాడారు. పాఠశాలల విద్యుత్ బిల్లులను ప్రభుత్వమే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

● మాదిగల సమస్యల పరిష్కారానికి పాలకులకు వ్యతిరేకంగా మాదిగ ఉపకులాలు సిద్ధం కావాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మేడి పాపయ్య, పల్లెటి లక్ష్మణ్ పిలుపునిచ్చారు. మండలంలోని మహ్మదా పురంలో గ్రామంలో నిర్వహించిన ఆ సంఘం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జానయ్య, మామిడి గోపి, కొండేటి రవి, కత్తి రమేష్ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ రూరల్: బాలల హక్కులను కాపాడుకోవాలని వేపలసింగారం సర్పంచ్ అన్నెం శిరీషకొండారెడ్డి అన్నారు. మండలంలోని వేపలసింగారంలో బాలల పరిరక్షణ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో సీడీపీవో విజయలక్ష్మి, హేమ, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

కోదాడటౌన్: అర్హులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ సాయగౌడ్ అన్నారు. పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పభుత్వ ఉద్యోగులకు నిర్వహించిన డివిజన్ క్రీడా పోటీలను, మహిళలకు ముగ్గుల పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్, డీఈవో సలీంషరీఫ్, ఆర్ఐ వెంకటనగేష్, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

కోదాడ రూరల్: మండలంలోని గణపవరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిని కలిసి గ్రామ అభివృద్ధి కోసం చేయాల్సిన పనులను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి స్పందిస్తూ గణపవరం గ్రామాభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.

నడిగూడెం: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు గట్టు గోపాలకృష్ణయ్య ఆశయాలను నేటి యువత సాధించాలని సీపీఎం మండల కార్యదర్శి బెల్లం సత్యనారాయణ అన్నారు. గోపాలకృష్ణయ్య వర్ధంతి సందర్భంగా మండలంలోని కరవిరాల గ్రామంలో ఆయన స్థూపం ఎదుట నివాళులర్పించి మాట్లాడారు. రజకారులకు, భూస్వాములకు, జమిందార్లుకు వ్యతిరేకంగా గోపాలకృష్ణయ్యతో పాటు మునగాల పరగణాలలో 40మంది